పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

హనుమకొండ, డిసెంబర్ 23: అభివృద్ధి పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో జీడబ్ల్యూఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్, హనుమకొండ కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి సోమవారం హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సమీక్షించారు. సమర్థవంతంగా పనులు నిర్వహించేందుకు మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో డీఎఫ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

PROCLAMATION OF SALE
ORDER 21, RULE 64, 66 OF C.P.C
మహారాజశ్రీ మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి హనుమకొండ గారి న్యాయస్థానం

E.P No 193 of 2018

Bandi Ramesh, S/o. Komurelli, Age: 52 years, Occu: Business, R/o. H.No.18-4-106, Kamunipeta, Kareemabad, Warangal District ...Decree Holder

AND

Kaveti Kedari, S/o. Komuraiah, Age: 61 years, Occu: Business, R/o. H.No.18-4-24, Kareemabad, Warangal District.

Judgment Debtor

సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా పైన తెలిపిన decree holder తనకు రావలసిన డబ్బులు రాబట్టు కోరుకై O .S no 469 of 2011 ద్వారా డిక్రీ పొంది ఉన్నాడు. సదరు డిక్రీ అనుసరించి వెల్లించవలసిన అసలు, మిత్తి మరియు కర్చులు చెల్లించని కారణంగా E .P 193 of 2018 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టుకొనుటకై కావేటి కేదారి గారి స్వగృహభవన, యాజమాన్య హక్కు భుక్తులోని దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు కోర్టువారు దిని 22-01-2025, రోజున ఉదయం 10.30 నిమిషాలకు సమయం నిర్ణయించనైనది కావున ఆసక్తి కలవారు దిని 22-01-2025, రోజున ఉదయం 10.30 నిమిషాలకు, పై కోర్టు నందు హాజరై బహిరంగ వేలం లో పాల్గొనవచ్చును. 06-08-2018, వరకు డిక్రీ బాకీకు అసలు, వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తం బండి రమేష్ గారికి రావాల్సిన అప్పు డబ్బులు రూ 11.54000 /- మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు.

SCHEDULE OF THE PROPERTY :Open land an area measuring to an extent of 1080.00 Square yards 902.88 Sq Mts out of the Survey No. 124/H, of Hasanparthy Village, and Gramapanchyath, Hanumakonad District, within the following boundaries

BOUNDARIES:EAST : Land of T. Muthaiah,WEST : Karimngar Road,NORTH :DRDA Training Centre,SOUTH : 25 feet Wide Road.

JDR ప్రకారం ఆస్తి విలువ: Rs 1,50,00,000/-
సబ్ రిజిస్ట్రార్ ప్రకారంగా ఆస్తి విలువ Rs 1,02,60,000/-
మాదారపు సంపత్ అడ్వకేట్,
ఇ.నెం. 24-3-78/23,
లోటస్ కాలనీ రోడ్ no 3, ప్రకాష్ రెడ్డిపేట్, హనుమకొండ.
సెల్: 9949892460.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికేట్స్ పోయినవి

నేను S.రాధాకృష్ణ నా ఆఫీస్ బచ్చన్నపేటకు వెళ్లేటప్పుడు నా ఒరిజినల్ ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ లు,మెమోస్ (SSC, ఇంటర్, BTech, MBA) మరియు ఇండియన్ పాస్ పోర్ట్ అన్నీ పోయినాయి. ఎవరైనా దాన్ని కనుగొంటే, దయచేసి తెలియచేయగలరు.
S.రాధాకృష్ణ,ph: 9989299567

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'కబ్జాదారుల నుంచి భూమిని కాపాడాలి'

సంగెం, డిసెంబర్ 23: కబ్జాదారుల నుంచి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని తీగరాజుపల్లి గ్రామస్తులు కోరారు. సోమవారం వారు తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో సర్వే నంబర్ 563లోని రూ. 2 కోట్ల విలువైన పది గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన ఓ నాయకుడు కబ్జా చేసి అమ్ముకున్నాడని తెలిపారు. కొనుగోలు చేసిన వ్యక్తి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టాడని చెప్పారు. మరికొందరు చిరు వ్యాపారుల పేరుతో రెండు నుంచి 3 గుంటల చొప్పున భూమిని ఆక్రమించుకున్నారని వివరించారు. వెంటనే అధికారులు స్పందించి భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరారు.

అవార్డు అందుకుంటున్న శ్రీధరాచార్యులు

శ్రీధరాచార్యులుకు అవార్డు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 23: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ మాసూం అలీ పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ రయ్యాల శ్రీధరాచార్యులు భారత భూషణ్ అవార్డు అందుకున్నారు. 2023లో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతోపాటు ఆయన పాడిన 'రారా బడికి రా' అనే పాట రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. అలాగే, న్యూఢిల్లీ, బెంగళూరు, గుజరాత్, సూరత్, మహారాష్ట్రలోని తెలుగు వారిని తన ఆటాపాటలతో అలరించారు. ఆయన సేవలను గుర్తించిన వల్లూరి ఫౌండేషన్, ప్రగతి ఫౌండేషన్లు హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అవార్డు అందించారు. శ్రీధరాచార్యులును కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి, హెచ్ఎం బీవీఎన్ స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

విద్యార్థులకు అభినందనలు

పర్వతగిరి, డిసెంబర్ 23: కల్లెడలోని ఆర్‌డీఎఫ్ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం 41వ సబ్ జూనియర్, సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా నుంచి 70 పాల్గొన్నారు. ఆర్‌డీఎఫ్ అకాడమీ నుంచి రికర్వ్ విభాగంలో ఐదుగురు, ఇండియన్ రౌండ్ కేటగిరీలో ఎనిమిది మంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. సీఎం కప్ విభాగంలో రికర్వ్ విభాగంలో కోలా అచ్యుత్, విజయలక్ష్మి, ఇండియన్ రౌండ్ విభాగంలో పీ వినయ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గురు ఖమ్మంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ తెలిపారు.

'కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న కేంద్రం'

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 23: మోదీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నదని కిసాన్ మోర్చా నాయకులు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో వ్యవసాయ మార్కెట్ నూతన విధాన ప్రతులను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు జగత్‌సింగ్ దలైవాల 28 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేశ్, జిల్లా కన్వీనర్లు ఇసంపల్లి బాబు, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, కుసుబం బాబురావు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్
(లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184 మోబి స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.సి. రోడ్, సికింద్రాబాద్-500003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్: 3వ అంతస్తు, గిగాఫ్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400 708.
నమోదిత కార్యాలయం: "త్రిసూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన PHR0292050754 19లోని 1. కోడిపాక రాహుల్, 2. కోడిపాక సంధ్యా రాణి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి రూ. 31,13,626/- (మూడు ఒక్కలక్షల పదమూడు వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా "ఏది ఉంటే అది" మరియు అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదికపై 04.02.2025న విక్రయింపబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 26,82,000/- (ఇరవై ఆరు లక్షల ఎనభై రెండు వేల రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 2,68,200/- (రెండు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ పద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	శ్రీ పిఎల్‌వి ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోదీ స్క్వేర్, రాణిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 03 ఫిబ్రవరి 2025న మ. 3.00 గం.వరకు.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో 04 ఫిబ్రవరి 2025న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ.వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

షెడ్యూల్-ఆస్తి వివరణ:
సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5919/2020 SRO వరంగల్ ప్రకారం కోడిపాక రాహుల్ పేరున గల ఆస్తి న్యాయోచిత తనఖా.
సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5919/2020 ప్రకారం శ్రీ కోడిపాక రాహుల్ తండ్రి దిలీప్ కుమార్ పేరున గల, వరంగల్ అర్బన్, గ్రేటర్ వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పరిధి, అర్బన్ జిల్లా, వరంగల్, హన్మకొండ, గోపాల్‌పూర్ వద్ద గల, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 365.00 చ.అ. మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 365.00 చ.అ.తో కవర్ చేయబడిన, 83.61 చ.మీటర్లకు సమానమైన 100.00 చ.గజాలు విస్తీర్ణం, గోపాల్‌పూర్ రెవెన్యూ గ్రామం సర్వే నెం.13/ఎలో జిపిడి నెం.3-25/బి/3/3 (పాతది), GWMC No.35-3-538 (కొత్తది), 35-3-25/బి/3/3 (పాతది) కలిగిన ఆస్తి ఖాళీ ప్రదేశంతో నివాస ఇల్లు యావత్తు, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.5, పడమర: 30'-0" వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.4 మరియు 8, దక్షిణం: కె.రాజు ఇల్లు మరియు 25'-0" రోడ్.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.
పైదేని ఇతర సహాయం కొరకు కాగోరు బిడ్డర్లు శ్రీ కోట రాజ్‌కుమార్, 7396604144, మొబైల్ నెం.91-9346793469, బ్యాంక్ అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం.వరకు సంప్రదించవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 15 రోజుల నోటీస్‌గా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 23.12.2024, ప్రదేశం: సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

ప్రజావాణికి భారీగా దరఖాస్తులు

- భూ నిర్వాసితులతో కిక్కిరిసిన కలెక్టరేట్
- అజంజాహి మిల్ భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి
- నిరసన తెలిపిన మిల్ వాలంటరీ రిటైర్మెంట్ కార్మికులు
- గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- కలెక్టర్ సత్యశారద

నిరసన తెలుపుతున్న మిల్ కార్మికులు

ఖిలావరంగల్, డిసెంబర్ 23: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజాసంఘాల నేతలు, భూనిర్వాసితులు సోమవారం కలెక్టరేట్‌కు భారీగా తరలివచ్చారు. దరఖాస్తుదారులతో కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట క్రాస్ వరకు ప్రతిపాదించిన కుడా-2041 మాస్టర్ ప్లాన్ ఐఆర్‌ఆర్ బైపాస్ రోడ్డు రద్దు కోసం రైతులు, భూ యజమానులు వందమంది కలెక్టరేట్‌కు వచ్చి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే, 75 ఏళ్ల చరిత్ర కలిగిన అజంజాహి మిల్లు కార్మిక సంఘం భవనాన్ని అక్రమంగా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ టీ రాజేశ్వర్‌రావు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు వంగాల సమ్మిరెడ్డి, సిద్దం నరేశ్, కందిమల్ల మహేష్, కర్నె రవీందర్, మార్టిన్ లూథర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజజేశారు. భవన నిర్మాణ అనుమతి రద్దు చేయాలని, తప్పుడు మ్యుటేషన్‌ను రద్దు చేసి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను కూడా సరిచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అలాగే, ప్రజా పంపిణీ బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాపులకు సరఫరా చేసే క్రమంలో ఆలస్యమవుతున్నదని జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ముగింపు తేదీ వరకు కూడా బియ్యం సరఫరా కావడం లేదని తెలిపారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి బియ్యం సరఫరా విషయంలో 30వ తేదీలోపు గరిష్ఠంగా 5వ తేదీ వరకు సరఫరా చేయాలని వినతిపత్రంలో కోరారు. అంతేకాకుండా ఇన్నర్ రింగ్‌రోడ్డు కింద ఖిలావరంగల్‌లో తాటివనం పోతున్నదని, దీంతో గీత కార్మికులు నష్టపోతున్నామని, తగిన పరిహారం ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ 163 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఏవో అనురాధ, డీసీవో నీరజ, డీపీవో కల్పన, ఎల్‌డీఎం రాజు, జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమారాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ వేదిక

వరంగల్: ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ వేదికగా ఉపయోగపడుతుందని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 78 వినతులు వచ్చాయి. ఇందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 51, ఇంజినీరింగ్ విభాగం 15, ప్రజారోగ్యం 5, పన్నుల విభాగం 6, తాగునీటి సరఫరాకు ఒక వినతి వచ్చింది. గ్రీవెన్స్‌లో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది

నర్సంపేట, డిసెంబర్ 23: ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొనియాడారు. లక్నేపల్లిలోని పీవీ మెమోరియల్ ట్రస్టులో పీవీ 20వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది హాజరై పీవీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి బీఆర్ఎస్ నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పీవీ దేశంలో నూతన ఆర్థిక విధానాలకు రూపకల్పన చేశారని గుర్తుచేశారు. లక్నేపల్లిలో పుట్టిన బిడ్డగా దేశాన్ని పరిపాలించడంతోపాటు మన ప్రాంతాన్ని దేశస్థాయిలో పరిచయం చేసిన పీవీ చిరస్మరణీయుడన్నారు. పీవీ సాహిత్య పరిజ్ఞానంతోపాటు విభిన్న రంగాలపై తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోటూరి రవి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, కొడారి రవన్న, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, మాజీ ఎంపీటీసీ పిండి నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పరాచికపు సంతోష్‌కుమార్, ముఖ్య నాయకులు పాత్కాల కొమ్మాలు, బగ్గి రాజు, రిటైర్డ్ ఉద్యోగి మాడుగుల రవీందర్‌శర్మ, ట్రస్టు నిర్వాహకులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు నివాళి

కరీంబాద్: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని ఆర్టీఏ జంక్షన్‌లో బీఆర్ఎస్ నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో భూపల్లి జయశంకర్, మేకల సూరన్న, యాడాల జగపతి, ఎర్ర సాంబన్న, వంగపురి సదానందం, జోరిక సదన్న, కలకోట్ల క్రాంతి, తేలు రాకేశ్, అంబాల ఉదయ్, పూజారి హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

కాశీబుగ్గ: రైతులను సన్మానిస్తున్న జేడీఎం శ్రీనివాస్

కాశీబుగ్గ, డిసెంబర్ 23: జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులను సత్కరించారు. ఇందులో భాగంగా వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం వద్ద జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ రైతులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి లాభాన్ని ఆశించకుండా పంటలు పండించి దేశానికి అన్నం పెడుతున్నారని తెలిపారు. సాగులో నష్టాలు వచ్చినా కష్టపడి వ్యవసాయం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో డీడీఎం వొడితల పద్మావతి, కార్యదర్శి పోలెపాక నిర్మల, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, చాంబర్ ప్రతినిధులు, ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

నెక్కొండ/రాయపర్తి: జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ రైతులను సన్మానించారు. నెక్కొండలోని భవాని కాటన్ ఇండస్ట్రీస్‌లో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి రైతులు భూక్యా రాజు, తేజావత్ మంజుల, యాసం సాంబయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి కృష్ణమీనన్, డైరెక్టర్లు దొడ్డ విజయ్, రావుల మైపాల్‌రెడ్డి, నంగునూరి శివయ్య పాల్గొన్నారు. అలాగే, రాయపర్తిలో లయన్స్ క్లబ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను సత్కరించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు కొమురవెల్లి లింగమూర్తి, గారె నర్సయ్య, బిల్లా సుభాష్‌రెడ్డి, మహ్మద్ నయీం, అల్లాడి సతీశ్‌కుమార్, మల్లెల రంగారావు, కంది ప్రభాకర్, బుద్ధ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న మామునూరు ఏసీపీ తిరుపతి

పర్వతగిరి, డిసెంబర్ 23: మండలంలోని ఏనుగల్లులో పోలీసులు సోమవారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ పర్యవేక్షణలో మామునూరు ఏసీపీ తిరుపతి సిబ్బందితో కలిసి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేశారు. అక్రమంగా మద్యం, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి, గుట్కా, అంబర్లు అమ్మితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై బోగం ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు

ఖిలావరంగల్, డిసెంబర్ 23: జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టి యువత, విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. మత్తు పదార్థాల నియంత్రణపై డీసీపీ రవీందర్‌తో కలిసి కలెక్టరేట్‌లో ఆమె సోమవారం సమీక్షించారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా చూడాలని కలెక్టర్ కోరారు. విద్యా సంస్థల సమీపంలోని కిరాణాలు, పాన్ షాపులపై నిఘా పెట్టాలన్నారు. నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేయాలన్నారు. ఇంటర్ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా విద్యార్థులను చేర్చి గంజాయి విక్రయాలపై నిఘా పెట్టించాలన్నారు. గ్రామాల్లో రైతులు గంజాయి సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎవో అనురాధ, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు తిరుపతి, సైదులు, కిరణ్‌కుమార్, డీఎంహెచ్‌వో సాంబశివరావు పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ ఈ నెల 27 నుంచి 30 వరకు ఓసిటీ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలపై సమీక్షించారు. అధికారులు సమష్టిగా పని చేసి రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్‌యాదవ్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూమిని రక్షించాలి'

ఖిలావరంగల్, డిసెంబ